
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 24-11-2025 సంపుటి : 1 సంచిక : 81 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar



## ఈ నెల 30న సీఎస్ పదవీ విరమణ..!

### తదుపరి చీఫ్ సెక్రటరీ ఎవరో తెలుసా?

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నవంబర్ 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఆయనకు మరో మూడు నెలల పాటు కొనసాగింపు ఇవ్వాలా లేదా అనే అంశంపై కూటమి ప్రభుత్వ వర్గాల్లో జోరుగా చర్చ జరిగింది. చివరికి తదుపరి సీఎస్ ఎవరనే ఉత్కంఠ తొలగింది. ఈ నెలాఖరుకు ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ రిటైర్ అవ్వనున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సీఎస్ ఎవరు అన్నదానిపై గత కొద్దిరోజులుగా చర్చలు నడిచాయి.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నవంబర్ 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఆయనకు మరో మూడు నెలల పాటు కొనసాగింపు ఇవ్వాలా లేదా అనే అంశంపై కూటమి ప్రభుత్వ వర్గాల్లో జోరుగా చర్చ జరిగింది. చివరికి తదుపరి సీఎస్ ఎవరనే ఉత్కంఠ తొలగింది. ఈ నెలాఖరుకు

..2వ పేజీలో

# అవును.. పేలుళ్లకు ప్లాన్ చేశాం

### అంగీకరించిన ఉగ్ర డాక్టర్..

దిల్లీ పేలుడు ఘటనలో ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సమయంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. జైషే ఉగ్రసంస్థతో సంబంధాలున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ దేశవ్యాప్తంగా దాడులకు కుట్ర పన్నడం నిజమేనని సమాచారం. 2023లో ఈ ప్రణాళిక వేసినట్లు బాంబు పేలుడు అనుమానితుడు విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దిల్లీ పేలుడులో చనిపోయిన సూసైడ్ బాంబర్‌ను ఉమర్ నబీగా గుర్తించిన సంగతి తెలిసిందే. అతడితో సంబంధాలున్న పలువురు అనుమానితులను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశవ్యాప్త దాడుల కోసం రెండు సంవత్సరాలుగా సిద్ధం అవుతున్నానని, పేలుడు పదార్థాలు, రిమోట్లు, బాంబు తయారీ పదార్థాలను సేకరిస్తున్నానని అనుమానితుల్లో ఒకడైన డా. ముజమ్మిల్ షకీల్ జాతీయ దర్యాప్తు సంస్థ విచారణలో అంగీకరించినట్లు సమాచారం. యూరియా, అమ్మోనియా నైట్రేట్‌ను కొనుగోలు చేయడం తనకు అప్పగించిన పనని చెప్పినట్లు తెలుస్తోంది. "హరియాణాలోని గురుగ్రామ్, నూహ్ నుంచి రూ.3లక్షల పెట్టి, 26 క్వింటాళ్ల ఎన్‌పీకే ఫెర్టిలైజర్‌ను ముజమ్మిల్ కొనుగోలు



చేశాడు. ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఫరీదాబాద్‌లోని రెండు వేర్వేరు మార్కెట్ల నుంచి కొన్నాడు. ఈ రసాయనాలను నిల్వ చేసేందుకు ఒక డీప్ ఫ్రీజర్‌ను అమర్చుకున్నాడు. ఈ ఫెర్టిలైజర్‌ను పేలుడు పదార్థాల్లో వాడేలా ప్రాసెస్ చేయడం, ఇతర రసాయనాలను సమకూర్చడం బాంబర్ ఉమర్ పని" అని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. దిల్లీ పేలుళ్ల కుట్రకు ఉగ్ర అనుమానితులే నిధులు సమకూర్చారని, పేలుడు పదార్థాల కొనుగోలుకు రూ.26 లక్షలు సేకరించారని సదరు వర్గాలు వెల్లడించాయి. ఆ మొత్తాన్ని బాంబర్ ఉమర్‌కు ఇచ్చారని.. అతడు కూడా స్వయంగా రూ.2లక్షలు ఇచ్చాడని పేర్కొన్నాయి. ఇక, అల్-ఫలా విశ్వ విద్యాలయంలో డబ్బు విషయంలో ఉమర్, ముజమ్మిల్ మధ్య గొడవ జరిగిందట. దానితర్వాత తన రెడ్ ఎకోస్పోర్ట్ కారును ముజమ్మిల్‌కు ఉమర్ ఇచ్చాడని తెలిపాయి. దర్యాప్తులో భాగంగా ఆ కారును ఫరీదాబాద్‌లో గుర్తించిన సంగతి తెలిసిందే. తాను రూ.6.5 లక్షలు పెట్టి ఏకే-47 రైఫిల్ కొన్నట్లు కూడా ముజమ్మిల్ అంగీకరించాడు. దానిని కశ్మీర్‌కు చెందిన మరో డాక్టర్ అదీల్ రాథర్ లాకర్ నుంచి స్వాధీనం చేసుకున్నారు. తన హ్యాండ్లర్ పేరు మన్సూర్ అని, ఉమర్ హ్యాండ్లర్ పేరు హాషీమ్ అని.. ఆ ఇద్దరు హ్యాండ్లర్లు ఇబ్రహీం అనే వ్యక్తి ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తారని ఉగ్ర డాక్టర్ అంగీకరించినట్లు సమాచారం. ముజమ్మిల్, అదీల్, ముజఫర్.. ఉకాసా ఆదేశాల మేరకు తుర్కియేలో పర్యటించారు. ఉకాసాకు తెహ్రీకీ తాలిబన్ పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయి. ముజమ్మిల్, ఉకాసా.. టెలిగ్రామ్ ద్వారా సంభాషించుకునేవారు. అయితే ఉకాసా హ్యాండ్లర్ గురించి ముజమ్మిల్ అడగ్గానే.. వారి సంబంధం తెగిపోయిందని సమాచారం. కాగా.. విచారణలో భాగంగా వెల్లడవుతోన్న విషయాలన్నీ దేశ వ్యాప్తంగా పేలుళ్లకు కుట్రను తెలియజేస్తున్నాయని దర్యాప్తు అధికారులు విశ్వసిస్తున్నట్లు సమాచారం.





# ఆ విధానాలు పూర్తిగా మార్చాలి..!!

### జీ20 సమ్మిట్‌లో ప్రధాని మోదీ కీలక ప్రతిపాదనలు..

**ఆఫ్రికాలో జరిగిన తొలి G20 సదస్సులో ప్రధాని మోదీ ప్రపంచ అభివృద్ధి పద్ధతులను మార్చాలని పిలుపునిచ్చారు. సుస్థిర జీవన విధానాలు, ఆఫ్రికా యువతకు భారీస్థాయిలో నైపుణ్య శిక్షణ, డ్రగ్స్-ఉగ్రవాద సంబంధాన్ని తెంచడం వంటి మూడు కీలక ప్రతిపాదనలను ఆయన ప్రస్తావించారు. అందరినీ కలుపుకొనిపోయే అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ఈ ప్రణాళికలు రూపొందించారు.**

..2వ పేజీలో

ఆఫ్రికాలో తొలిసారిగా జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రపంచ అభివృద్ధి పద్ధతులను లోతుగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఉన్న అభివృద్ధి విధానాలు ప్రకృతిని నాశనం చేస్తున్నాయని, ఆఫ్రికాలో సవాళ్లు ఎక్కువగా ఉన్నాయని మోదీ అన్నారు. ఎవరినీ వెనుకబడి ఉంచకుండా, అందరినీ కలుపుకొనిపోయే అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగపడే మూడు ముఖ్యమైన కార్యక్రమాలను ప్రధాని మోదీ ప్రతిపాదించారు:

**సాంప్రదాయ జీవన విధానాలు...** పర్యావరణాన్ని కాపాడుతూ, సమాజాన్ని సమతుల్యంగా ఉంచే మన పాత జీవన విధానాలు, సాంప్రదాయ పద్ధతులను గుర్తించాలని మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఈ జ్ఞానాన్ని సేకరించి, అందరికీ అందుబాటులో ఉంచడానికి గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీని ఏర్పాటు చేయాలన్నారు. ఈ జ్ఞానం రాబోయే తరాలకు స్థిరమైన జీవన పద్ధతులను నేర్పిస్తుంది. దీనికి భారతదేశంలోని 'భారతీయ నాలెడ్జ్ సిస్టమ్స్' ఒక పునాదిగా ఉంటుందని ప్రధాని చెప్పారు.



**దుబాయ్ ఎయిర్ షోలో భారత స్వదేశీ యుద్ధవిమానం తేజస్ కూలిపోవడం, అందులో ఒక పైలట్ మృత్యువాతపడటం మన దేశ రక్షణ విభాగాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రమాద ఘటన సమయంలో ఈ పోరాట విమానం.. 'నెగెటివ్ జీ'ని కలిగించే 'లూప్ విన్యాసాన్ని' నిర్వహిస్తున్నట్లు వీడియో దృశ్యాలను చూసిన విమానయాన నిపుణులు పేర్కొన్నారు. ఆ తర్వాత అది సాధారణ స్థితికి వచ్చే క్రమంలో అకస్మాత్తుగా నియంత్రణ కోల్పోయి.. వేగంగా నేలను ఢీ కొట్టి పేలిపోయినట్లు గుర్తించారు. ప్రమాదానికి నిర్దిష్ట కారణం ఇంకా తేలకపోయినా.. ఈ 'నెగెటివ్ జీ' తీవ్ర చర్చనీయాంశమైంది.**

# తేజస్‌పై 'నెగెటివ్' శక్తి

**ఏమిటీ జి బలం?...** నింగిలో పయనించేటప్పుడు అస్థిరంగా ఉండేలా ఆధునిక యుద్ధవిమానాలను ఉద్దేశపూర్వకంగా తీర్చిదిద్దుతారు. అందువల్ల అవి గాల్లో మెరుపు విన్యాసాలు చేయగలుగుతాయి. ఈ క్రమంలో విమానాన్ని స్థిరంగా ఉంచే బాధ్యతను 'ఫ్లై-బై-వైర్' అనే ఎలక్ట్రానిక్ నియంత్రణ వ్యవస్థ తీసుకుంటుంది. తేజస్ యుద్ధవిమానంలోనూ ఇలాంటి ఏర్పాటు ఉంది. గాల్లో కొన్ని విన్యాసాలు చేసేటప్పుడు పైలట్లపై జి బలాల ప్రభావం పడుతుంది. అంటే.. గురుత్వాకర్షణ శక్తి ప్రభావమన్నమాట! ఇది పాజిటివ్ జి, నెగెటివ్ జి అనే రెండు రకాలుగా ఉంటుంది.

**పాజిటివ్ :** యుద్ధవిమాన విన్యాసాల్లో చాలా సాధారణం. దీనివల్ల పైలట్‌పై గురుత్వాకర్షణ బలాల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల అతడి శరీరంలోని రక్తం.. దిగువ భాగాల్లో (కాళ్ల)కి దూసుకెళుతుంది. ఫలితంగా మెదడుకు సరఫరా తగ్గిపోతుంది. 2-3 జి బలాల వద్ద ఒక యుద్ధవిమాన పైలట్ కంటిచూపు కొద్దిసేపు మసకబారుతుంది. 4-5 జి బలాల వద్ద తాత్కాలిక అంధత్వం ఎదురవుతుంది. 6జి మించితే పైలట్ కొద్దిసేపు స్పృహ కోల్పోవచ్చు. పాక్షిక మతిమరుపునకూ ఇది దారితీయవచ్చు. ఉదాహరణకు 80 కిలోల బరువున్న ఒక పైలట్‌కు 9జి మేర గురుత్వాకర్షణ బలం ఎదురైతే.. అతడిపై 720 కిలోల బరువుకు సమానమైన ఒత్తిడి పడుతుంది. దీనివల్ల అతడు కదలలేని పరిస్థితి తలెత్తుతుంది.

**నెగెటివ్ ...** ఈ తరహా బలాలు పైలట్‌కు ఎదురుకావడం తక్కువే. సహజసిద్ధ గురుత్వాకర్షణకు వ్యతిరేక దిశలో ఒక యుద్ధవిమానం, అందులోని పైలట్‌పై పడే బలాలను నెగెటివ్ జిగా పిలుస్తారు. అందువల్ల పైలట్ శరీరం తేలికైనట్లు, గాల్లో తేలియాడుతున్న భావన కలుగుతుంది. యుద్ధవిమానం గాల్లో నిటారుగా కిందికి దిగడం వంటి విన్యాసాలు, గాల్లో తీవ్ర గందరగోళం (టర్బులెన్స్) వంటి సమయాల్లో ఈ పరిస్థితి ఉత్పన్నమవుతుంది. నెగెటివ్ జి బలాలను పైలట్ సరిగా నియంత్రించకుంటే.. అతడి శరీరంలోని రక్తం తల దిశగా పయనిస్తుంది. దీనివల్ల అతడికి పరిసరాలు ఎర్రగా, మసకమసకగా కనిపించడం, కంట్లో పీడనం పెరగడం, తీవ్ర తలనొప్పి, గందరగోళం, స్పృహ కోల్పోవడం వంటివి జరగొచ్చు. నెగెటివ్ జి బలాన్ని శరీరం పెద్దగా తట్టుకోలేదు. గరిష్ఠంగా మైనస్ 3జి వరకూ మాత్రమే ఎదుర్కోగలదు. నెగెటివ్ జి వల్ల యుద్ధవిమానానికి పైకిలేచే శక్తి తగ్గుతుంది. ప్రయాణమార్గంలోనూ మార్పులు వస్తాయి. దీనివల్ల నియంత్రణ, స్థిరత్వంపై ప్రభావం పడుతుంది. తాజాగా తేజస్ చేసిన చివరి విన్యాసం ఇదే. శత్రు యుద్ధవిమానంతో నింగిలో ముఖాముఖి తలపడే (డాగ్ ఫైట్)టప్పుడు పైలట్.. కొద్దిసేపు పాజిటివ్ జి, మరికొద్దిసేపు నెగెటివ్ జిని ఎదుర్కొంటాడు. ఇలా రెండు దశల మధ్య వేగంగా పరివర్తన జరగడం వల్ల అతడి శరీరంపై తీవ్ర ప్రభావం పడుతుంది. అందువల్ల పైలట్ తక్షణమే ఈ పరిస్థితులకు సర్దుబాటు కావాల్సి ఉంటుంది. జి సూట్లను ధరించడం ద్వారా వీటిని ఎదుర్కొంటారు.

పూర్తి వివరాలు 2వ పేజీలో

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు..

### అధికారులకు సీఎం కీలక ఆదేశాలు!



ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినందున, రెండేండ్ల విజయోత్సవాలను ప్రతిబింబించేలా ఫ్యూచర్ సిటీలో విశాలమైన ప్రాంగణంలో భారీ వేదిక ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకునే అంతర్జాతీయ స్థాయి ఉత్సవాన్ని తలపించాలని అన్నారు. డిసెంబర్ 8వ తేదీ, తొలి రోజున ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విజయాన్ని చాటి చెప్పాలన్నారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరగాలన్నారు. 9వ తేదీన రెండో రోజున తెలంగాణ భవిష్యత్తు దార్శనికతను, భవిష్యత్తు ప్రణాళికలను పొందుపరిచిన తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ను ఆవిష్కరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదే ప్రాంగణంలో తెలంగాణలో పారిశ్రామిక విధానాన్ని, పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా రౌండ్ టేబుల్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాలు తమ భవిష్యత్తు లక్ష్యాలన్ని కళ్లకు కట్టించే ఆడియో వీడియో

..2వ పేజీలో

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు..

**(మొదటిపేజి తరువాయి)** ప్రదర్శనలు, ప్రజంటేషన్లు తయారు చేసుకోవాలని సీఎం సూచించారు. దేశ విదేశాలకు చెందిన



ప్రముఖులు, అన్ని రంగాల్లో పేరొందిన పారిశ్రామికవేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చిన అతిథులకు తగిన వసతి సదుపాయాలతో పాటు అత్యున్నత భద్రత కల్పించాలని సీఎం ఆదేశించారు. ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని, అన్ని విభాగాలు సమన్వయంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటంతో క్రియాశీల పాత్ర పోషించాల్సిన అన్ని విభాగాలు గ్లోబల్ సమ్మిట్లో కీలకంగా పాలుపంచుకోవాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవటం, రైజింగ్ డాక్యుమెంట్లో పొందుపరిచే ప్రతి అంశంపై లోతైన అధ్యయనం చేసుకోవాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను దిశానిర్దేశం చేసే ఈ డాక్యుమెంట్లో పొందుపరిచిన అంశాలపై సంబంధిత విభాగాలతో ఈనెల 25 నుంచి వరుసగా సమీక్షలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. అభివృద్ధిలో కీలకమైన రంగాలు, అందులో పాలుపంచుకునే అనుసంధాన విభాగాలన్నింటితో ఒక్కో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతో పాటు రెండేండ్ల ప్రగతి, తెలంగాణ రైజింగ్ 2047లో ఆయా విభాగాల పాత్రపై ప్రధానంగా సమీక్ష జరుపుతామన్నారు. ఇప్పటికే ప్రజల అభిప్రాయాలు, సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల్లోని నిపుణుల దూరదృష్టితో తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ 2047 రూపకల్పన జరిగిందని సీఎం తెలిపారు. వివిధ విభాగాల అధికారులతో నిర్వహించే సమీక్షల్లో వచ్చే విలువైన సలహాలు, నిర్దిష్టమైన సూచనలను పొందుపరిచి డాక్యుమెంట్ కు తుదిరూపం ఇస్తామని అభిప్రాయపడ్డారు.

# ఏపీకి తుఫాన్ ముప్పు..!

## నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం

**ఆంధ్రప్రదేశ్‌కు బంగాళాఖాతం నుంచి మరో ముప్పు దగ్గరపడుతోంది. అండమాన్ సమీపంలో అల్పపీడనం ఏర్పడేందుకు రంగం సిద్ధమైంది. వచ్చే మూడు రోజుల్లో ఏపీలో అనేక చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం స్పష్టమైంది. వాతావరణ శాఖ లేటెస్ట్ రిపోర్ట్ తెలుసుకుందాం పదండి ...**

ఆంధ్రప్రదేశ్‌కు మరో ముప్పు. అవును.. బంగాళాఖాతంలో అండమాన్ సమీపంలో శనివారం అల్పపీడనం ఏర్పడే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం



వెల్లడించింది. ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి దక్షిణ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. తర్వాత అదే దిశలో పయనిస్తూ.. బుధవారం నాటికి నైరుతి బంగాళాఖాతంలో తుపానుగా బలపడే చాన్స్ ఉందట. దీని ప్రభావంతో రాబోయే 3 రోజుల్లో ఏపీలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. శనివారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, వైఎస్సార్ కడప, జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. అల్పపీడనం ఏర్పడనున్న నేపథ్యంలో రైతులు వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అల్పపీడనం ఏర్పడనున్న నేపథ్యంలో బంగాళాఖాతం నుంచి తేమ గాలులు వీస్తున్నాయి. దీంతో చలి నుంచి కాస్త రిలీఫ్ దక్కింది. గురువారం రాత్రి నుంచి అన్ని ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగాయి. తుపాను తీవ్రత తగ్గే వరకు చలి తీవ్రత పెద్దగా ఉండకపోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఇక అల్పపీడనం ప్రభావంతో.. తెలంగాణలోని కొన్ని దక్షిణ జిల్లాలలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

# తేజస్‌పై 'నెగెటివ్' శక్తి

(మొదటిపేజి తరువాయి)

**శిక్షణతో రక్షణ...** ఏరోబిక్ వ్యాయామాలు, కండరాలను పటిష్ఠం చేసుకునే శిక్షణ ద్వారా జి బలాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పైలట్లు పొందుతారు. కోర్ వ్యాయామాలు, పుష్ అప్స్, పుల్ అప్స్, స్క్వాట్స్ వంటివి నడుం, కాళ్లను బలోపేతం చేస్తాయి. యుద్ధవిమాన పైలట్లు హెల్మెట్లు ధరిస్తారు కాబట్టి జి బలాలను ఎదుర్కొనే సమయంలో వారి మెడ కండరాలపై ఒత్తిడి పడుతుంది. రెసిస్టెన్స్ రొటేషన్స్ వంటి వ్యాయామాలు దీన్ని అధిగమించడానికి దోహదపడతాయి. అలాగే పైలట్లు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. డీహైడ్రేషన్, అలసట, మద్యపానం వంటివి జి బలాలను ఎదుర్కొనే శక్తిని తగ్గిస్తాయి. పూర్తిస్థాయిలో దేహదారుఢ్యం కలిగిన పైలట్.. 9జి బలాన్ని 10 నుంచి 15 సెకన్ల పాటు తట్టుకోగలడని రుజువైంది.

# ఈ నెల 30న సీఎస్ పదవీ విరమణ..!

ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ రిటైర్ అవ్వనున్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సీఎస్ ఎవరు అన్నదానిపై గత కొద్దిరోజులుగా చర్చలు నడిచాయి. తాజాగా మరో మూడు నెలలు విజయానంద్ నే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా



నిర్ణయించింది. వాస్తవానికి సీనియారిటీ లిస్టులో విజయానంద్ తర్వాత శ్రీలక్ష్మి, సాయి ప్రసాద్, కృష్ణబాబు, అజయ్ జైన్ ఉన్నారు. ప్రస్తుతం వీలంతా స్పెషల్ చీఫ్ సెక్రటరీలుగా కొనసాగుతున్నారు. వారిలో సాయి ప్రసాద్‌కు ప్రభుత్వ పెద్దల నుంచి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఉందని కొన్ని నెలలుగా చర్చ సాగుతోంది. అయితే 2026 మే నాటికి సాయి ప్రసాద్, జులై నాటికి కృష్ణబాబు రిటైర్ అవ్వబోతున్నారు. అయితే కృష్ణబాబు పేరును కూడా ఇదే క్రమంలో తదుపరి సీఎస్ గా ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉందన్న చర్చ నడుస్తోంది. తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలాఖరుకు రిటైర్ అవ్వాల్సిన సీఎస్ విజయానంద్ పదవీకాలాన్ని మరింత మూడు నెలలు పొడిగించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇందుకు సంబంధించి కేంద్రానికి అధికారిక లేఖ పంపే ప్రక్రియను ప్రారంభించినట్టు తెలుస్తోంది. ఈ పొడిగింపుతో విజయానంద్ వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు సీఎస్‌గా కొనసాగుతారు. 1992 బ్యాచ్‌కు చెందిన విజయానంద్, 2024 డిసెంబర్ 31న సీఎస్ గా బాధ్యతలు స్వీకరించారు. గత 11 నెలలుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు ఎనర్జీ సెక్రటరీగా కూడా వ్యవహరిస్తున్నారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి వస్తున్న లక్షల కోట్లు విలువైన ప్రాజెక్టులకు అవసరమైన సమన్వయం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రానికి ప్రస్తుతం ఎనర్జీ రంగంలో వస్తున్న పెట్టుబడులు గ్రౌండ్ చేయడంతో వివాదాలకు దూరంగా ఉండడంతో ప్రభుత్వం మరో మూడు నెలలు ఆయన సేవలను కొనసాగించాలని నిర్ణయించినట్టు సమాచారం. 1992 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన విజయానంద్ 1993లో ఉమ్మడి రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. సబ్ కలెక్టర్‌గా, జాయింట్ కలెక్టర్‌గా, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేశారు. ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కోలో ఉన్నత బాధ్యతలు నిర్వహించారు. 2019-21 మధ్య రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిగా పనిచేశారు. 2023 నుంచి ఇంధన శాఖ ప్రత్యేక సీఎస్‌గా సేవలు అందించారు. ఆ తర్వాత సీఎస్‌గా బాధ్యతలు తీసుకున్నారు.

## ఏకంగా ముఖ్యమంత్రికే...

# నోటీసులు పంపిన ఇన్స్‌పెక్టర్..

## చివరికి ట్విస్ట్ ఇదే..!

**పులివెందుల మాజీ సీఐ శంకరయ్యను సర్వీసుల నుంచి తొలగిస్తూ.. కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ డిస్మిస్ చేశారు. డీఐజీ ఆదేశాలతో క్రమశిక్షణ చర్యలలో భాగంగా శంకరయ్యను విధుల నుంచి తొలగిస్తున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వు జారీ చేశారు. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం శంకరయ్య వీఆర్‌లో ఉన్నారు.**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడకు నోటీసులు పంపిన మాజీ సీఐపై సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. క్రమశిక్షణా చర్య కింద సర్వీసు నుంచి తొలగిస్తూ కీలక ఉత్వర్వులు జారీ చేశారు పోలీస్ ఉన్నతాధికారులు. పులివెందుల మాజీ సీఐ



శంకరయ్యను సర్వీసుల నుంచి తొలగిస్తూ.. కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ డిస్మిస్ చేశారు. డీఐజీ ఆదేశాలతో క్రమశిక్షణ చర్యలలో భాగంగా శంకరయ్యను విధుల నుంచి తొలగిస్తున్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వు జారీ చేశారు. తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం శంకరయ్య వీఆర్‌లో ఉన్నారు. అసెంబ్లీలో వైఎస్ వివేకా హత్య కేసు విషయాన్ని వివరిస్తూ.. సీఎం చంద్రబాబు నాయుడు అప్పటి సీఐ శంకరయ్య పేరును ప్రస్తావించారు. వైఎస్ వివేకా హత్య కేసులో నిందితులు సీఐ శంకరయ్య సమక్షంలోనే ఆధారాలను చెరిపివేశారని ఆరోపించారు చంద్రబాబు. ఘటనా స్థలంలోని శంకరయ్య ఉన్నా అడ్డుకోలేదని చంద్రబాబు బహిరంగంగా విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆరోపణలను తోసిపుచ్చిన శంకరయ్య.. చంద్రబాబు తన తన పరువుకు, ప్రతిష్ఠకు భంగం కలిగించాయని సీఐ శంకరయ్య సెప్టెంబర్ 18న సీఎం చంద్రబాబు నాయుడుకు లీగల్ నోటీసులు పంపించారు. అసెంబ్లీ వేదికగా చంద్రబాబు నాయుడు తనకు క్షమాపణ చెప్పాలని, రూ.1.45 కోట్లు పరిహారం చెల్లించాలని శంకరయ్య లీగల్ నోటీసుల్లో డిమాండ్ చేశారు. 29 ఏళ్లుగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో నిజాయితీగా పనిచేస్తున్నానని.. 15 రోజుల్లో చంద్రబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసుల్లో పేర్కొనడం హాట్ టాపిక్ అయింది. ఏకంగా ముఖ్యమంత్రికే నోటీసులు పంపడంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే శంకరయ్యపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు పోలీసు ఉన్నతాధికారులు.

## ఓర్నాయనో.. మళ్లీ పెరిగిన

# బంగారం, వెండి ధరలు..

## హైదరాబాద్‌లో తులం ఎంతుందంటే..

**బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నాయి.. ఇటీవల కాలంలో ఏకంగా లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెట్టిన ధరలు.. ఆ తర్వాత తగ్గాయి.. అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గుతుండటంతో.. ఇటీవల దేశీయంగా తగ్గాయి.. ఈ క్రమంలోనే, గోల్డ్ ధరలు మళ్లీ పెరుగుతుండటంతో పసిడి ప్రియులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా.. మళ్లీ బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి.**

బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నాయి.. ఇటీవల కాలంలో ఏకంగా లక్షా 30 వేల మార్క్ దాటి పరుగులు పెట్టిన ధరలు.. ఆ తర్వాత తగ్గాయి.. అంతర్జాతీయంగా బంగారం



ధరలు తగ్గుతుండటంతో.. ఇటీవల దేశీయంగా తగ్గాయి.. ఈ క్రమంలోనే, గోల్డ్ ధరలు మళ్లీ పెరుగుతుండటంతో పసిడి ప్రియులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా.. మళ్లీ బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల బంగారంపై రూ.1,860 పెరిగింది. వెండి కిలోపై రూ.3వేలు పెరిగింది. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. శనివారం (నవంబర్ 22 2025) ఉదయం వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.1,860 మేర ధర పెరిగి.. రూ.1,25,840 గా ఉంది. 22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాములపై రూ.1,700 మేర ధర పెరిగి.. రూ.1,15,350 గా ఉంది. వెండి కిలోపై రూ.3వేల మేర ధర పెరిగి.. రూ.1,64,000 లుగా ఉంది.

**తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..** హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,840 ఉండగా.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.1,15,350 ఉంది.. కిలో వెండి ధర రూ.1,72,000 ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,25,840, 22 క్యారెట్ల ధర రూ.1,15,350 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,72,000 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,990, 22 క్యారెట్ల ధర రూ.1,15,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,64,000 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,25,840, 22 క్యారెట్ల ధర రూ.1,15,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,64,000 లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,26,880 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,16,300 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,72,000 లుగా ఉంది. కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు

# ఆ విధానాలు పూర్తిగా మార్చాలి..!!

(మొదటిపేజి తరువాయి)

**ఆఫ్రికా యువతకు నైపుణ్య శిక్షణ...** ఆఫ్రికా అభివృద్ధి చెందితే అది ప్రపంచం మొత్తానికీ మేలు చేస్తుందని ప్రధాని




మోదీ నొక్కి చెప్పారు. "G20-ఆఫ్రికా మల్టిపుల్ స్కిల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించాలి. G20 దేశాలన్నీ దీనికి మద్దతు ఇవ్వాలని మోదీ సూచించారు. పది ఏళ్లలో ఆఫ్రికాలో కోటి మంది యువతకు శిక్షణ ఇవ్వడానికి 10 లక్షల మంది సర్టిఫైడ్ ట్రైనర్‌లను తయారు చేయాలి. ఇందుకోసం శిక్షకులకు శిక్షణ పద్ధతిని అమలు చేయాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు.

**డ్రగ్స్-టెర్రర్ సంబంధాన్ని అడ్డుకోవడం..** ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వేగంగా వ్యాపిస్తున్నాయని, ఇవి ప్రజారోగ్యానికి, ప్రపంచ భద్రతకు పెద్ద ముప్పు అని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. "డ్రగ్స్ అమ్మకాలు, టెర్రరిజం మధ్య ఉన్న సంబంధాన్ని తెంచడానికి G20 ప్రత్యేక చొరవ తీసుకోవాలి. డ్రగ్స్ రవాణా నెట్‌వర్క్‌లను నాశనం చేయడానికి, అక్రమంగా డబ్బు చేతులు మారడాన్ని ఆపడానికి, టెర్రరిజానికి నిధులు అందకుండా చేయడానికి ఆర్థిక, భద్రతా పద్ధతులను అన్ని దేశాలు కలిసి ఉపయోగించాలి" అని మోదీ చెప్పారు. ఈ మూడు ప్రతిపాదనలు ప్రపంచం ఎదుర్కొంటున్న సుస్థిరత, అభివృద్ధి, భద్రతా సమస్యలకు సమిష్టిగా పరిష్కారం చూపడానికి G20 దేశాలను ఏకం చేసే లక్ష్యంతో మోదీ ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది.

# మావోయిస్టు అగ్రనేత మడవి హిడ్మా ది బూటకపు ఎన్కౌంటర్.

- హిడ్మా మరణం పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి
- దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర ప్రతినిధి సమరెడ్డి మాణిక్యం



**పాడేరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

ప్రజా ఉద్యమకారులకు బూటకపు ఎన్కౌంటర్లు కేసులతో ఉద్యమాలను అణిచివేయలేరని దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర ప్రతినిధి సమరెడ్డి మాణిక్యం అన్నారు. ఆదివారం పాడేరులో ఆదివాసి ఉద్యోగ ప్రజా సంఘాల నాయకులతో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసి హక్కుల చట్టాల కోసం సాయుధ పోరాటం చేస్తూ పోలీసుల చేతిలో బూటకపు ఎన్కౌంటర్లో వీర మరణం పొందిన మావోయిస్టు అగ్రనేత మాడవి హిడ్మకు ఉద్యమ జోహార్లు అర్పిస్తున్నామని, హిడ్మ పోరాటం మన్యం వీరుడు అల్లూరి స్ఫూర్తిగా ఉందన్నారు. అటువంటి ఉద్యమకారుడు ఆశయం ఎప్పుడు చనిపోదని ఆయన చెప్పారు. ఒక హిడ్మా మృతి చెందితే వేలాదిమంది హిడ్మాలుగా పుట్టుకొస్తారన్నారు. పేద బడుగు బలహీన వర్గాల హక్కులు చట్టాల కోసం ఆదివాసి ఉద్యోగ విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు పోరాటాలు చేయాలన్నారు. మావోయిస్టు నేత మడవి హిడ్మా ది బూటకపు ఎన్కౌంటర్ ని ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. హిడ్మా ఎన్కౌట్ బూటకమని ప్రపంచమంతా కోడై కూస్తోందన్నారు. లొంగిపోవాలని పిలుపునిస్తూనే నిరాయుదాలుగా ఉన్న వారిని పట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలకులు వారి స్వార్ధ రాజకీయాల కోసం కాల్చి చంపుతున్నారని, అలాగే ఉద్యమాలను అనిచివేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎన్ని కుట్రాలు చేసిన ఉద్యమాలను అణిచివేయలేరని ఆయన అన్నారు. ఈ ఎన్కౌంటర్ సరైనది కాదని అందరూ అంటున్నారు. అందుకే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పూర్తి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తున్న పాలకులు అందుకు విరుద్ధంగా తుపాకులతో కాల్చి చంపడమే నేరమన్నారు. మావోయిస్టులు కానీ పోలీసులు ఇన్ఫర్మర్ల హత్యలపై తాము తీవ్రంగా ఖండించామన్నారు. హిడ్మా లొంగిపోయేందుకు ఎందుకు అవకాశం కల్పించకుండా కాల్చి చంపారని ప్రశ్నించారు. దేశ స్వాతంత్ర్య సమరయోధులతో హిడ్మా ను పోలుస్తున్నారన్నారు. దేశ ద్రోహులను చంపిన నాటి ప్రభుత్వం నేడు వారి విగ్రహాలను పెట్టీ పూజిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూమీ, భుక్తి, విముక్తి కోసం పోరాడిన వ్యక్తి హిడ్మా అని కొనియాడారు. ఆయన ఎన్కౌంటర్ పై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన అవసరం పాలకులకు ఎంతైనా ఉందన్నారు. చర్చకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించిన పాలకులు ఎందుకు ముందుకు రాకుండా పట్టుకొని కాల్చి చంపుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రశ్నించారు. అన్ని వర్గాల వారు హిడ్మా హత్యపై చర్చించుకుంటున్నారు. అన్ని రాష్ట్రాల్లో ఈయన హత్యపై ప్రతి ఒక్కరు మాట్లాడుతున్నారు. 2026 మార్చి లోగా లొంగిపోవాలని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం లొంగిపోయేందుకు వచ్చిన వారిని కాల్చి చంపటం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా మావోయిస్టులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగ ప్రజాశంగా నాయకులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీగా బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్

**ప్రకాశం జిల్లా : ప్రజలకు చేరువ**



బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రకాశం జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీగా నియమించబడ్డారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా ఎస్పీగా ఉన్న శ్రీ వి. హర్ష వర్ధన్ రాజు ఐపీఎస్ గారు డిసెంబర్ 2 వరకు సెలవులో ఉంటున్నారు. ఆ సమయంలో, బాపట్ల జిల్లా ఎస్పీ గా ఉన్న బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రకాశం జిల్లాకు ఇన్‌చార్జ్ ఎస్పీగా బాధ్యతలు నిర్వహించనున్నారు.

# మనో వికాసానికే విహార యాత్రలు.

## డాక్టర్ ముక్కు ఉగ్రనరశింహారెడ్డి.





**కనిగిరి : ప్రజలకి చేరువ**

విద్యా వైజ్ఞానిక యాత్రలు విద్యార్థుల మనోవికాసానికి ఎంతో దోహద పడతాయని కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరశింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులను ఆయన తన సొంత నిధులతో విద్యా విహార యాత్రకు పంపేందుకు పాఠశాల వద్ద జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అప్పుడప్పుడు ఆట విడిదిలా విహార యాత్రలు ఉండాలనే సంకల్పంతో వారిని యాత్రకు పంపడం జరిగిందని అన్నారు. చదువుకున్న వ్యక్తి తన కుంటుంబానికే కాకుండా దేశానికి కూడా ఎంతో ఉపయోగపడతారని, విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెంచేందుకు, నాయకత్వ లక్షణాలను పటిష్టపరచడానికి, క్రమశిక్షణకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన అన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నియోజక వర్గంలో పాఠశాలల మౌళిక వసుతుల కల్పనలోను, సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో వసతులను మెరుగు పర్చడం వంటి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టానని తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన 500 మంది విద్యార్థినులను 10 బస్సుల్లో ఆయన భైరవకోనకు విహార యాత్రకు పంపించారు. టూర్కు వెళ్లిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆయన పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అక్కడ కావల్సిన అన్ని రకాల వసతులను ఆయన కల్పించారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులందరని ఎమ్మెల్యే ఉగ్రనరశింహారెడ్డి తన సొంత నిధులను ఖర్చుచేసి విహార యాత్రకు పంపడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు ఎంఎస్‌ఏ ఉగ్రనరశింహారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం కేవలం 32 మంది విద్యార్థులకు టూరు పంపేదుకు నిధులు మంజూరు చేయగా ఎంఎస్‌ఏ ఉగ్ర పాఠశాలలో ఉన్న 700 మంది విద్యార్థులను టూర్కు పంపేందుకు ఏర్పాట్లు చేశారని, అయితే అందులో 500 మంది మాత్రమే విద్యార్థులు హాజరయ్యారని ఆమె తెలిపారు. కొద్ది మంది పిల్లలు టూర్కి వెళితే మిగతా చిన్న పిల్లల మనసు బాధపడుతుందని, అందకే అందరిని విహార యాత్రకు పంపడం, పిల్లలందరికి ఉత్సాహంగా ఉంటుందని ఆయన ఈ ఏర్పాట్లు చేసినట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ సందర్భంగా తమ పాఠశాల విద్యార్థులు విహార యాత్రకు వెళ్లేందుకు కృషి చేసిన టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మాజీ కోఆప్షన్ షరీఫ్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బొగనంపాడు లో కోటి సంతకాల సేకరణ





**కొండిపి ప్రజలకి చేరువ ప్రతినిధి**

కొండేపి నియోజకవర్గం పొన్నలూరు మండలం బోగనంపాడుపంచాయితీ చెరువుకొమ్ముపాలెం గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్టేట్ ఆర్టిఐ వింగ్ కార్యదర్శి పిల్లి తిరుపతి రెడ్డి, కొండేపి నియోజకవర్గం ప్రచార కార్యదర్శి పల్నాటి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ గోపిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు జడ్డు కృష్ణారెడ్డి, గోపిరెడ్డి శేఖర్ రెడ్డి, పోలక వెంకటరెడ్డి, వార్డు మెంబర్ పిల్లి మధుసూదనరెడ్డి, నల్లగర్ల కోటేశ్వరరావు,గోపిరెడ్డి రవీంద్రరెడ్డి, పిల్లి మనోజకుమార్, రెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి డోల



**ఒంగోలు ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఒంగోలు లోని ప్రకాశం భవనం పి జి ఆర్ ఎస్ హాల్ లో నిర్వహించిన శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ , ఉగ్ర నరసింహ రెడ్డి , ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఓయూ డి ఎ చైర్మన్ షేక్ రియాజ్ తో కలిసి రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు.

# చట్టాలు సైబర్ నేరాలుపై ఎన్సీసీ విద్యార్థులకు అవగాహన

- చోడవరం సీఐ అప్పలరాజు



**చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి**

క్రిమినల్ చట్టాలు సైబర్ నేరాలపై ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.సి.సి. విద్యార్థులకు చోడవరం సీఐ అప్పలరాజు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నూతన క్రిమినల్ చట్టాలు, సైబర్ సంబంధించిన నేరాలపై ఎన్.సి.సి. వాలంటీర్లు అవగాహన కలిగి, ప్రజలను రక్షించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు మారుతున్న నూతన టెక్నాలజీకు అనుగుణంగా నేరాలు వృద్ధి పెరుగుతోందని, దీనిపై ప్రజలను చైతన్య పరచి,..... నేరాల నిరోధానికి అడ్డుకట్ట వేయడంలో ఎన్.సి.సి. విద్యార్థులు .... పోలీస్ విభాగానికి సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ తో పాటు ఎస్సైలు నాగ కార్తీక్, జోగారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాణిజ్య బ్యాంకుల్లో ఘరానా మోసాలు

- తాకట్టు పెట్టిన బంగారు వస్తువులు మాయమవుతున్న వైనం.

**చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి**




చోడవరం లోని వాణిజ్య బ్యాంకుల్లో వినియోగదారులు తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల్లో సిబ్బంది చేతివాటం చూపిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. చోడవరం మెయిన్ రోడ్ లో సూపర్ బజార్ ఎదురుగా ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు పై సిబ్బంది చేతివాటం చూపించిన ఘరానా మోసం ఆలస్యంగా వెలుగు చూసింది. చోడవరం కు సుమారు ఎనిమిది మందికి పైగా వినియోగదారులు బ్యాంకులో తాకట్టు పెట్టిన నగల్లో జరిగిన మోసాలపై అధికారులను నిలదీశారు. బ్యాంకులో తూకం చూసి, తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, తిరిగి విడిపించే సరికి తూకం కాస్త మాయం అవుతుందని, దీనిపై ప్రస్తుత బ్యాంకు మేనేజర్ ను మోసపోయిన వినియోగదారులు కొందరు నిలదీశారు. గతంలో పని చేసిన బ్యాంక్ మేనేజర్, గోల్డ్ అప్రైజర్ కోనేటి సతీష్ లు పై ఇటువంటి ఆరోపణలు వస్తున్నాయని,.... ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు మేనేజర్ తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుతో బ్యాంకు ఉన్నతాధికారులు విచారణ చేపడుతున్నట్లు తెలియజేశారు.

# మండాది వారి పెళ్ళిసందడికి హాజరైన బూచేపల్లి, దద్దాల

**కనిగిరి : ప్రజలకి చేరువ**

నిగిరి టౌన్ పవిత్ర కళ్యాణ మండపం లో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ లిమండాది కృష్ణారెడ్డి-సుబ్బలక్ష్మమ్మ గార్ల కుమారుడు అనిల్ కుమార్ రెడ్డి వెడ్స్ తేజశ్రీ ల పెళ్ళిసందడికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మరియు కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ దద్దాల నారాయణ యాదవ్. ఈ కార్యక్రమం లో షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,గుంటక తిరుపతిరెడ్డి,వైఎం ప్రసాద్ రెడ్డి, ఓకె రెడ్డి,సూరసాని మోహన్ రెడ్డి, వైఎం సరిత, తమ్మనేని సుజాత, కటికల వెంకటరత్నం,నెలకుర్తి మహేశ్వరి, గోబ్బిల్ల శ్రీనివాస్ యాదవ్,దాదిరెడ్డి మాలకొండ రెడ్డి, పల్నాటి భాస్కర్ రెడ్డి,మూలే మాల కొండారెడ్డి,వాకమల్ల రాజశేఖర్ రెడ్డి,భూమిరెడ్డి కొండారెడ్డి,సంగటి మహేందర్ రెడ్డి, చందా నర్సారెడ్డి, తూము వెంకటేశ్వరరెడ్డి, శీలం శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లు కట్టని సర్వీసు కనెక్షన్లు ను తొలగించకుండునట్లు వెంటనే విద్యుత్ బిల్లులను జమచేయవలెను - అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్




**నరసరావుపేట ప్రజలకు చేరువ** రూరల్ (నకరికల్లు, రొంపిచర్ల, శావల్యపురం మరియు ఈపూర్) మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి మీ మీ విద్యుత్ బిల్లులను వెంటనే ఆన్లైన్ ద్వారా పేమెంట్స్ జమ చేయండి. అటువంటి సౌకర్యం లేని వారి కోసం 23.11.2025 ఆదివారం ఎలక్ట్రిసిటీ రెవెన్యూ కార్యాలయంను తెరవబడును అన్నారు . అందరూ సద్వినియోగం చేసుకొని బిల్లులను జమచేసి విద్యుత్ సిబ్బందికి సహకరించగలరు.

# మన పరిశుభ్రతే మన ఆరోగ్యం

- గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్
- ఆరోగ్యం కాపాడుకోవడంపై అవగాహన కార్యక్రమం



**కనిగిరి : ప్రజలకు చేరువ** గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని దేవాంగ నగర్ నందు జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ప్రజలకు పరిశుభ్రత, పోషకాహారం, వ్యాయామం,మానసిక ఆరోగ్యం ప్రాధాన్యతను గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ వివరించారు.ఆరోగ్యం కాపాడుకోవడం ప్రతి మనిషి బాధ్యత అని తెలిపారు.రోజువారీ అలవాట్లలో చిన్న మార్పులు పెద్ద ఆరోగ్య ప్రయోజనాలు ఇస్తాయని పేర్కొన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన నీరు తాగడం,పోషకాహారం తీసుకోవడం,రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం వంటి విషయాలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అలాగే రక్తపోటు, మధుమేహం, గుండెజబ్బులు, శ్వాసకోశ సమస్యలు వంటి జీవనశైలి సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకూడదని, లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలు,క్యాన్సర్, చర్మం వ్యాధి పరీక్షలు కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధులను ముందుగానే నివారించుకోవచ్చని, “మన శుభ్రత %–% మన ఆరోగ్యం” అనే సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు,స్థానిక మహిళలు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరికి సిరి

## ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు



కడప వ్యవసాయం కూటమి ప్రభుత్వం వరి రైతుకు తీపి కబురు అందించింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటను సాధారణం, ఏ గ్రేడ్లుగా విభజించి ధరను కేటాయించింది. మద్దతు ధరకు విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. 24,718 హెక్టార్లలో సాగు జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్లో 24,718 హెక్టార్లలో వరి సాగైంది. పంట కొన్ని చోట్ల బాగా వచ్చింది. కొన్ని చోట్ల వర్షానికి దెబ్బతింది. ప్రస్తుతం పంటంతా దాదాపు కోతకు వచ్చింది.మద్దతు ధర రెండు రకాలు: ధాన్యాన్ని రెండు రకాలుగా విభజించి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. గ్రేడ్- ఎ రకం క్వింటాకు రూ. 2,389, సాధారణ రకం రూ. 2,369కి కొనుగోలు చేయాలని సూచించింది. ఈ- పంట కింద నమోదు చేయించుకున్న రైతులు మాత్రమే అర్హులుగా నిబంధనల్లో పేర్కొంది.

**ఇక్కడ కేంద్రాలు**

కొండాపురం, ఖాజీపేట, బి.కోడూరు, బి.మటం, పోరుమామిళ్ల, చక్రాయపేట, ప్రొద్దుటూరు, చాపాడు, రాజుపాళెం, చెన్నూరు, మైదుకూరు, సీకేదిన్నె, సిద్దవటం, దువ్వూరు, కాశినాయన, జమ్మలమడుగు, వల్లూరు, కడప, వేంపల్లె, కమలాపురం, ఒంటిమిట్ట, పెండ్లిమర్రి, ఎర్రగుంట్ల, బద్వేలు, కలసపాడు మండలాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు ప్రారంభించినట్లు జేసీ అదితిసింగ్ తెలిపారు.

**ఇవీ నిబంధనలు**

ఈ- పంటతో పాటు ఈ -కేవైసీ చేయించుకుని ఉండాలి.
ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటించాలి.
రవాణా ఖర్చును రైతే భరించాలి. ఆ తర్వాత రైతు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుంది.హమాలీ, గోనె సంచులను పౌర సరఫరాల సంస్థ సరఫరా చేస్తుంది.
రైతులే సమకూర్చుకుంటే ప్రభుత్వం ఆ ఖర్చును అదనంగా చెల్లిస్తుంది.
మట్టి, రాళ్లు, ఇసుక వంటివి 1 శాతానికి మించకూడదు.
గడ్డి, చెత్త వంటివీ ఒక శాతానికి మించరాదు. రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న గింజలు 5 శాతానికి మించి ఉండకూడదు. పక్వానికి రానివి, ముడుచుకు పోయిన గింజలు 3 శాతం, తాలు రకం 6 శాతం, తేమ లేక నెమ్ము 17 శాతానికి మించకూడదు.

## కోటి సంతకాల సేకరణలో విషయంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు : ప్రజలకు చేరువ** కందుకూరు వైస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు పట్టణ మరియు మండలాల నాయకులు,కార్యకర్తలుతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలను సమీక్షించి మండల పట్టణ నాయకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కూటమి ప్రభుత్వం దారాదత్తం చేయటాన్ని నిరసిస్తూ రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం లక్ష్యాన్ని చేరుకుంటుందని అన్నారు కార్యక్రమంలో పాల్గొంటున్న వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. అదేవిధంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఇంటెలెక్చువల్ కార్యదర్శిగా ఎన్నికైన కాకర్ల రాజగోపాల్ ఇంచార్జి బుర్రా మధుసూదన్ ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. పదవులు పొందిన ప్రతి ఒక్కరు పార్టీ కోసం పనిచేయాలని ఈ సందర్భంగా బుర్రా అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్ చాలీసా లో పాల్గొన్న... ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**కందుకూరు, : ప్రజలకి చేరువ** పట్టణంలోని స్కందపురి శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ గురుస్వామి దుడ్డు హనుమద్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురుస్వామి హనుమద్ ప్రసాద్ స్వామి ఎమ్మెల్యే కి స్వామివారి సింధూరం, అభిషేక గంధం, అభిషేక జలాలతో స్వామివారి ఆశీస్సులు అందజేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి తీర్థ ప్రసాదాలు స్వామివారి శేష వస్త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హనుమాన్ మాలధారణ స్వాములు ఏర్పాటు చేసిన హనుమత్ చాలీసా కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శ్రీరామ భక్త హనుమాన్ ఆశీస్సులు కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం శ్రీ జనార్ధన స్వామిని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు హనుమంతరావు స్వామి, గురు స్వామి గుడి ప్రసాద్ స్వామి, మురారిశెట్టి సుధీర్, చక్కా వెంకట కేశవరావు తదితర స్వాములు పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలు క్యూ కడుతుంటే.. జగన్ ఓర్వలేకపోతున్నారు: నిమ్మల



**మేడపాడు: కూటమి ప్రజలకి చేరువ ప్రతినిధి** ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా మేడపాడు నుంచి యలమంచిలి వరకు తెదేపా శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు బైక్ నడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలు క్యూ కడుతుంటే జగన్ ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు.

## కరాటే లో సత్తా చాటిన తన్మయికి అభినందనలు తెలిపిన చైర్మన్ లక్ష్మణరావు





**ఒంగోలు ప్రజలకి చేరువ ప్రతినిధి** ఒంగోలులో జరిగిన ఓపెన్ ఛాంపియన్షిప్ నేషనల్ లెవెల్ కరాటి పోటీల్లో సీనియర్ విభాగం లో మొదటి స్థానం సాధించిన సింగరాయకొండ గీతం(జోన్స్) స్కూల్ విద్యార్థిని తన్మయి కి చైర్మన్ లక్ష్మణరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని అదేవిధంగా విద్యార్థులకు క్రీడా శారీరిక వ్యాయామం ఇస్తుందని ఆయన తెలిపారు.

# పడవ బోల్తా... ముగ్గురు మృతి



**అనంతగిరి ప్రజలకి చేరువ ప్రతి నిది** మండలంలో జీనాబాడు గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.రైవాడ జలాశయంలో పడవలో ప్రయాణం చేస్తుండగా పడవ బోల్తా పడి.ముగ్గురు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.స్థానికులు తెలిపిన వివరాలు ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్,అప్పలరాజు మృతి చెందినట్లు చామాచారం.ప్రస్తుతం ప్రవీణ్ కుమార్ మృత దేహం లభ్యం అయినట్లు తెలిపారు.ఇద్దరు కోసం అధికారులు గాలిస్తున్నట్లు తెలిపారు,పూర్తి వివరాలు తెలియాలిసి ఉంది.